నిపుణ

డీఎస్సీ ప్రత్యేకం
ఎకానమీ

నమస్తే తెలంగాణ
Telangana Today

# ధరల ద్రవ్యోల్బణం-ఎగుమతి దిగుమతులపై ప్రభావం



- వచ్చే ఆదాయాన్ని, చేయబోయే వ్యయాన్ని వివరించే నివేదికను బడ్జెట్ అంటారు. ప్రతి కుటుంబం ఒక బడ్జెట్‌ను తయారు చేసుకుంటుంది. అది లిఖిత లేదా అలిఖిత కావచ్చు.
- బడ్జెట్‌పై ధరల ప్రభావం ఉంటుంది. ధరలు పెరిగినప్పుడల్లా బడ్జెట్‌లోటు ఏర్పడటం లేదా మిగులు తగ్గిపోవటం జరుగుతుంది.
- పెరిగిన ధరల ప్రభావం తప్పించుకోవడానికి, వినియోగ వ్యయం తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు.
- ధరలు పెరిగిన వస్తువుల వాడకాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తారు. దీనివల్ల వారి జీవన ప్రమాణం పడిపోతుంది.
- ధరల పెరుగుదల జీవన వ్యయాన్ని పెంచుతుంది. జీవన ప్రమాణాన్ని తగ్గిస్తుంది.
- ఈ విధంగా ధరల పెరుగుదలను ద్రవ్యోల్బణం అంటారు. దీర్ఘకాలంలో వస్తుసేవల సాధారణ ధరల స్థాయిలో పెరుగుదలను ద్రవ్యోల్బణం అంటారు. ద్రవ్యోల్బణ కాలంలో ఆదాయం మారదు కాబట్టి వినియోగాన్ని బలవంతంగా తగ్గించుకుంటారు.
- ద్రవ్యోల్బణం జీవన ప్రమాణాన్ని తగ్గించి, పేదరికంలోకి నెడుతుంది. సుఖమైన జీవనాన్ని గడపడానికి వారు ఉపయోగించే వస్తుసేవల సంఖ్యపై వారి జీవన ప్రమాణా లు ఆధారపడతాయి.

### ద్రవ్యోల్బణ తీవ్ర దుష్ప్రభావానికి లోనయ్యేవారు

- స్థిరమైన ఆదాయం కలిగిన పెన్షనర్లు చేతిపని వారు చిన్న అమ్మకం దార్లు తక్కువ ఆదాయం కలిగిన ప్రైవేట్ ఉద్యోగులు రోజువారీ వేతనదారులు చిన్న పరిశ్రమల్లోని కార్మికులు
- జీవన ప్రమాణం ఒక కుటుంబానికి, ఒక వృత్తికి, మరొక వృత్తికి, ఒక ఆదాయ వర్గానికి మరొక ఆదాయ వర్గానికి, ఒక దేశానికి మరో దేశానికి నేరుగా ఉంటుంది.
- ఉదాహరణకు అమెరికాలో కారు, టెలివిజన్, మొబైల్ ఫోను కలిగి ఉండటాన్ని వారు ఉన్నత జీవనం కలిగి ఉన్నట్లుగా భావించరు. కానీ భారతదేశంలో ఇవి ఉన్నట్లయితే అధిక జీవన ప్రమాణం కలిగి ఉన్నట్లు భావిస్తారు.
- డబ్బుతో మనం వాస్తవంగా కొనగలిగిన వస్తుసేవల సంఖ్యను ద్రవ్య కొనుగోలు శక్తి అంటారు. ద్రవ్యోల్బణ కాలంలో వాస్తవ ఆదాయం ద్రవ్యం కొనుగోలు శక్తి పడిపోతాయి.
- ద్రవ్యోల్బణ కాలంలో కొనుగోలు శక్తి లేదా డబ్బు విలువ పడిపోతుంది.
- ద్రవ్యోల్బణాన్ని టోకు ధరల సూచీ ఆధారంగా లెక్కిస్తారు.
- పెరుగుతున్న ధరలు ప్రతి ఒక్కరిపై ఒకే రకమైన ప్రభావాన్ని చూపలేవు. కొన్ని వర్గాల వారిని పెరుగుతున్న ధరల నుంచి మినహాయించాలి.

### పెరుగుతున్న ధరల నుంచి మినహాయించాల్సిన వర్గాలు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు: వీరు పెరిగే ధరలకనుగుణంగా కరువుభత్యం డీఏ పొందుతారు.
- ధరలు ఒక శాతం పెరిగితే వారి జీతం కూడా ఒక శాతం పెరుగుతుంది. వీరి ఆదాయం ద్రవ్యోల్బణంతో పాటుగా పెరుగుతుంది.
- **వ్యాపారులు :** వీరు తాము అమ్మే వస్తువుల ధరలు పెంచడం ద్వారా అధిక జీవన వ్యయం రాబట్టుకొంటారు.
- ఉదాహరణకు పంచదార ధర పెరిగితే స్వీట్లు అమ్మేవారు, టీ అమ్మేవారు వాటి ధరలను పెంచుతారు.

**వివిధ సేవలు అందించేవారు:** డ్రై క్లీనర్లు, క్షురకులు, లాయర్లు, డాక్టర్లు మొదలైన వివిధ సేవలను అందించే ప్రజలు ధరలు పెరిగినప్పుడల్లా వారి ఫీజును కూడా పెంచుతారు. ఉదాహరణకు డాక్టర్ రోగుల నుంచి ఎక్కువ ఫీజును వసూలు చేస్తారు.

**అధిక ధనవంతులు :** వీరిపై ధరల పెరుగుదల ప్రభావం ఉండదు.

**కార్పొరేట్ రంగంలో పనిచేసేవారు:** వీరిపై కూడా ధరల పెరుగుదల ప్రభావం ఉండదు.

- నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన విధంగా పనిచేసే వారందరూ సులభంగా వాటికి పరిహారం పొందలేరు.
- వ్యవసాయ కూలీలు, నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ధరలు పెరిగాయి కాబట్టి వేతనాలు పెంచమని డిమాండ్ చేస్తారు.
- వేతనాల పెంపుదల కోసం ట్రేడ్ యూనియన్లు కొన్నిసార్లు సమ్మెకు పిలుపునిస్తాయి. అలాంటప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకొని యాజమాన్యం కార్మికుల మధ్య వేతన ఒప్పందం కుదిరేవిధంగా చేస్తుంది.
- ఒక దినసరి పనివారికి తప్ప మిగిలిన వృత్తులవారందరికి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను నిర్ణీత కాలానికి పెంచుతుంది.

### ద్రవ్యోల్బణం కొలవడం ఎలా - వినియోగదారుల సూచిక

- కొన్ని వస్తువుల ధరలు పెరుగుతుంటాయి. కొన్ని వస్తువుల ధరలు తగ్గుతుంటాయి చిన్న చిన్న వస్తువుల ధరల్లో వచ్చే మార్పులు ద్రవ్యోల్బణంపై చూపే ప్రభావం మొదలైన అంశాలను మనం ధరల సూచీ సంఖ్యల ఆధారంగా అంచనా వేయవచ్చు.
- ధరలో వచ్చిన మార్పులను కొలవడానికి ఉపయోగపడే గణాంక సాధనం ధర సూచిక. ధరల సూచికలు కాలక్రమేణా కొన్ని వస్తువుల ధరల మొత్తాల్లో వచ్చిన మార్పులను తెలియజేస్తాయి.
- ఏ సంవత్సరంలోని మొత్తం వస్తువులను, మరో సంవత్సరంలో కూడా అదే వస్తువుల ధరలతో పోల్చుతారు.
- ఈ విధంగా ఒక కాలవ్యవధి నుంచి మరొక కాలవ్యవధి వస్తు సముదాయం ధరల్లో వచ్చిన మార్పు శాతాన్ని ధరల సూచిక తెలియజేస్తుంది.
- గత నెల, గత సంవత్సరం మన కుటుంబ బడ్జెట్‌ను ఈ సంవత్సరం ఈ నెల బడ్జెట్‌తో పోల్చవచ్చు. ఈ రెండు సంవత్సరాల ధరల స్థాయిలో ఏ విధంగా మార్పులు వచ్చాయో గమనించవచ్చు.
- ఒక ఉదాహరణ పరిశీలిద్దాం. జ్యోతి గత నెలలో ఇంటిలో ఉపయోగించే నాలుగు వస్తువులపై రూ. 2500 ఖర్చు పెట్టింది.
- ఇవే వస్తువుల కోసం ఈ నెలలో 3100 రూపాయలు ఖర్చు పెట్టవలసి వచ్చింది. ఎందుకంటే వాటి ధరలు పెరిగాయి. గత నెల కంటే రూ. 600 లు అదనంగా పెరిగాయి. దీన్ని శాతంలో లెక్కిస్తే (600+2500) x 100 = 24 శాతం పెరిగాయి.
- మరొక విధంగా చెప్పాలంటే గత నెలలో కుటుంబ వ్యయం రూ.100లు అనుకుంటే ఈ నెలలో రూ. 124.
- ఎంపిక చేసిన మొదటి సంవత్సరంలో అన్ని వస్తుసేవల సరాసరి ధరలను ఆధార సంవత్సరం అంటారు. దాన్ని 100 సంఖ్యతో సూచిస్తారు.
- ఒకవేళ ఎన్ని ఎంపిక చేసుకున్న వస్తుసేవల ధరలు గత సంవత్సరం కంటే 25 శాతం పెరిగితే ఆ సంవత్సరం ధరల సూచీ సంఖ్య 125 అవుతుంది. దీన్ని ఒక పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు.
- వినియోగదారుల ధరల సూచికలో అనేక రకాలున్నాయి. ఎందుకంటే అనేక కుటుంబాలవారు ఒకేరకమైన వస్తువులు ఉపయోగించరు.
- పట్టణ ప్రాంతంలోని పారిశ్రామిక కార్మికులు ఉపయోగించే వస్తుసేవలు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులు ఉపయోగించే వస్తుసేవల్లో తేడాలుంటాయి.
- భారత ప్రభుత్వం ప్రకటించే వివిధ వినియోగదారుల ధరల సూచికలు.
- పారిశ్రామిక ఉద్యోగుల వినియోగదారుల ధరల సూచిక
- పట్టణ ప్రాంతంలో ఉద్యోగుల వినియోగదారుల ధరల సూచిక
- వ్యవసాయ కార్మికుల వినియోగదారుల ధరల సూచిక
- వివిధ వినియోగదారుల ధరల సూచికలను ఉపయోగించి కరువుభత్యం (డి.ఎ) లెక్కించి ఉద్యోగులకు ప్రభుత్వం అందజేస్తుంది.
- భారత ప్రభుత్వం చట్టాలను అనుసరించి పేదరికాన్ని అంచనా వేయడానికి చట్టపరమైన వేతన రేట్లను పునఃసమీక్షించడానికి వినియోగదారుల ధరల సూచికను వినియోగిస్తుంది.
- భారతదేశంలో సాధారణంగా ద్రవ్యోల్బణాన్ని టోకుధరల సూచికలో వచ్చిన మార్పులను బట్టి లెక్కిస్తారు.
- వాస్తవ ఆర్థిక వ్యవస్థలో వేలకొలది వస్తుసేవలు ఉత్పత్తి అవుతాయి. వాటి ధరలు పెరుగుతూ ఉంటాయి. వీటిని ప్రభుత్వం ప్రతి నెల లేదా ప్రతివారం అంచనా వేస్తుంది.

ఎస్ అండ్ ఎస్
పబ్లికేషన్స్ సౌజన్యంతో

## డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. దేశంలో తొలి హ్యూమనాయిడ్ రోబోట్‌కు టీచర్‌కి సంబంధించి సరైన అంశాలు ?
   ఎ. కేరళలోని తిరువనంతపురంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఏఐ ఆధారిత టెక్నాలజీతో మహిళా టీచర్‌ను ప్రవేశపెట్టారు
   బి. దీన్ని కొచ్చికి చెందిన స్టార్టప్ 'మేకర్ ల్యాబ్స్' అభివృద్ధి చేసింది
   సి. ఈ రోబోట్ టీచర్ పేరు 'ఐరిస్'
   డి. ఇది నాలుగు భాషల్లో మాట్లాడుతుంది
   1) ఎ, బి 2) ఎ, బి, డి
   3) ఎ,బి,సి 4) ఎ, బి, సి, డి
   **జవాబు: 3**
2. రోబోల ద్వారా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీని ఇటీవల ఏ దేశంలో సంస్థ ప్రారంభించింది?
   ఎ. జపాన్, ఓలా
   బి. ఇండియా, ఉబర్
   సి. జపాన్, ఉబర్
   డి. అమెరికా, ఉబర్
   1) ఎ, డి 2) ఎ, బి, సి
   3) బి, డి 4) సి మాత్రమే
   **జవాబు: 4**
3. 'బెగోనియా నరహరి' ఇది బెగోనియేసి కుటుంబానికి చెందిన పుష్పించే మొక్క. దీన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
   1) అరుణాచల్‌ప్రదేశ్ 2) ఉత్తరాఖండ్
   3) మణిపూర్ 4) కేరళ
   **జవాబు: 1**
4. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో)లో స్వీడన్ ఎన్నో సభ్యదేశంగా ఏ రోజున చేరింది?
   1) 30వ దేశంగా, మార్చి 8
   2) 32వ దేశంగా, మార్చి 7
   3) 32వ దేశంగా, మార్చి 1
   4) 31వ దేశంగా, మార్చి 7
   **జవాబు: 2**
5. నాటో ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   1) బెల్జియంలోని బ్రస్సెల్స్‌లో
   2) బెల్జియంలోని మోన్స్‌లో
   3) ఫ్రాన్స్‌లోని పారిస్‌లో
   4) యూకేలోని లండన్‌లో **జవాబు: 1**
6. ఐఏఏ గోల్డెన్ కంపాస్ అవార్డును మార్కెటింగ్, ప్రకటనలు, మీడియా పరిశ్రమలో ప్రపంచస్థాయిలో గణనీయమైన కృషిచేసిన వారికి అందజేస్తారు. అయితే ఈ అవార్డును అందుకున్న తొలి భారతీయుడు ఎవరు?
   1) కె,రామ్ 2) ఆర్‌కే స్వామి
   3) బీకే స్వామి 4) సుబ్రమణ్యస్వామి
   **జవాబు: 2**

## ఉద్గమ్ పోర్టల్




- UDGAM దీని పూర్తి పేరు.. Unclaimed Deposits-Gateway to Access information

**వార్తల్లో ఎందుకుంది?**

- ఉద్గమ్ పోర్టల్ ద్వారా తమకు సంబంధించిన అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు/అకౌంట్ల వివరాలను తనిఖీ చేసుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 30 బ్యాంకులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అలాగే మిగిలిన బ్యాంకులు సైతం త్వరలోనే ఉద్గమ్ పోర్టల్ పరిధిలోకి వస్తాయని, ఆ ప్రాసెస్ కొనసాగుతున్నట్లు ఆర్‌బీఐ పేర్కొంది.

**ఉద్గమ్ పోర్టల్:**

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 2023, ఆగస్టు 17న కేంద్రీకృత వెబ్ పోర్టల్ UDGAM ని ప్రారంభించింది. వినియోగదారులకు సంబంధించిన అకౌంట్లు, డిపాజిట్లు ఏవైనా ఉంటే ఉద్గమ్ పోర్టల్‌లో రిజిస్టర్ అయి తనిఖీ చేయవచ్చు. ఏవైనా డిపాజిట్లు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని వినియోగదారులు క్లెయిమ్ చేసుకునేందుకు వీలుంటుంది. 2024, మార్చి 4 నాటికి మొత్తం 30 బ్యాంకులు ఉద్గమ్ పోర్టల్ పరిధిలోకి వచ్చాయి. 2023 మార్చి ఆఖరు నాటికి క్లెయిమ్ చేయని డిపాజిట్ల పరిమాణం రూ.42,270 కోట్లుగా ఉంది.

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్ సౌజన్యంతో...

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

### సీపీడీవోలో....

సెంట్రల్ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (సీపీడీవో)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 8
- పోస్టులు: పౌల్ట్రీ అటెండెంట్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 30
- వెబ్‌సైట్: http://www.cpdonrchd.gov.in

### ఎన్‌సీబీఎస్‌లో...

నేషనల్ సెంటర్ ఫర్ బయలాజికల్ సైన్సెస్ (ఎన్‌సీబీఎస్), టీఐఎఫ్ఆర్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ బీ, క్లర్క్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 15
- వెబ్‌సైట్: https://www.ncbs.res.in

### టీఐఎఫ్ఆర్‌లో...

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 22
- పోస్టులు: ఇంజినీర్, సైంటిఫిక్ ఆఫీసర్, ట్రేడ్స్‌మ్యాన్, క్లర్క్, కుక్, వర్క్ అసిస్టెంట్, లైబ్రరీ ట్రెయినీ తదితరాలు
- విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, విజిలెన్స్, కార్పెంటర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 23
- వెబ్‌సైట్: http://www.tifr.res.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. పాలిటీ,కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# తెలంగాణ పారిభాషిక పదం 'నెనరు' అంటే ఏమిటి?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర



1. కింది నృత్యరూపాల్లో ఏది యుద్ధవీరుల నృత్యంగా పేరు గాంచింది?
   1) కోలాటం
   2) పేరిణి శివతాండవం
   3) భరత నాట్యం 4) కథాకళి
2. కోడెను కట్టు సంప్రదాయం తెలంగాణలోని ఏ దేవాలయంలో ఉంది?
   1) రాజరాజేశ్వర దేవాలయం -వేములవాడ
   2) సోమేశ్వర దేవాలయం -పాలకుర్తి
   3) వీరభద్ర దేవాలయం - కురవి
   4) లక్ష్మీనరసింహస్వామి దేవాలయం యాదాద్రి
3. తెలంగాణ రాష్ట్రంలో సాధనా శూరులు ఎవరికి ఆశ్రిత కులంగా ఉన్నారు?
   1) గొల్లకురుమ 2) గౌండ్ల ఈడిగ
   3) పెరిక బలిజ 4) పద్మశాలి
4. ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా... అనే పాటను ఎవరు రచించారు?
   1) అభినయ శ్రీనివాస్
   2) దరువు ఎల్లన్న
   3) మిట్టపల్లి సురేందర్
   4) నందిని సిధారెడ్డి
5. హైదరాబాద్‌లో నిజాం నిర్మించిన థియేటర్ పేరు ఏది?
   1. సెలెక్ట్ టాకీస్ 2) బసంత్ టాకీస్
   3) సినిమా ఘర్ 4) నిషాంత్ టాకీస్
6. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్మించిన మొదటి భవనం ఏది?
   1) ఇంజినీరింగ్ కళాశాల
   2) లా కళాశాల 3) ఆర్ట్స్ కళాశాల
   4) రసాయన శాస్త్ర భవనం
7. కింది ప్రముఖుల్లో ఎవరికి ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది?
   ఎ) సి. రాజగోపాలచారి
   బి) వై. నాయుడమ్మ
   సి) జాకీర్ హుస్సేన్
   డి) డా. అబ్దుల్ కలాం
   1) ఎ, డి 2) సి, డి
   3) ఎ, బి 4) బి, సి
8. మధ్యయుగాల తెలంగాణ గ్రంథం రంగనాథరామాయణం ఎవరికి సంబంధించింది?
   1) బమ్మెర పోతన
   2) పాల్కురికి సోమనాథుడు
   3) గోన బుద్ధారెడ్డి
   4) వేములవాడ భీమకవి
9. కింది వారిలో తెలంగాణకు చెందిన హిందీ సినిమా దర్శకులు ఎవరు?
   1) లక్ష్మీకాంత్ , ప్యారేలాల్
   2) శ్యాంబెనెగల్, నగేష్‌కుకునూర్
   3) గురదత్, మహేష్‌భట్
   4) ఖ్వాజా అహ్మద్ అబ్బాస్, అక్కు అక్బర్
10. 1969 ఉద్యమ సమయంలో మిగులు నిధుల లెక్క తేల్చడానికి నియమించిన కమిటీ ఏది?
    1) శ్రీ కృష్ణ కమిటీ
    2) జయభారత రెడ్డి కమిటీ
    3) వాంఛూ కమిటీ
    4) వశిష్ఠ భార్గవ కమిటీ
11. మీర్ తురాబ్ అలీఖాన్ ఏ పేరుతో ప్రఖ్యాతి గాంచారు?
    1) సాలార్ జంగ్
    2) నసీర్-ఉద్-దౌలా
    3) మీర్ మహబూబ్ అలీఖాన్
    4) అఫ్జల్-ఉద్-దౌలా
12. పూర్వపు నల్లగొండ జిల్లాలోని తుమ్మలగూడెం శిలాశాసనం ఎవరి గురించి తెలుపుతుంది?
    1) చాళుక్యులు 2) రాష్ట్రకూటులు
    3) శాతవాహనులు
    4) విష్ణుకుండినులు
13. ఏ సమస్యపై నిరసనలు తెలిపిన ప్రజల ర్యాలీపై బషీర్‌బాగ్ పోలీసు కాల్పుల సంఘటన జరిగింది?
    1) ధరల పెరుగుదల
    2) రేప్ సంఘటన
    3) అవినీతి
    4) విద్యుత్ చార్జీల పెరుగుదల
14. తెలంగాణ డాక్టర్స్ ఫోరం అధ్యక్షుడు ఎవరు?
    1) పి. అశోక్ కుమార్
    2) పి. హరినాథ్
    3) ఎ. గోపాలకిషన్ రావు
    4) మధు రెడ్డి
15. శ్రీకృష్ణ కమిటీ రిపోర్టులోని 8వ అధ్యాయాన్ని బహిర్గతం చేయమని ఆదేశించిన న్యాయ మూర్తి ఎవరు?
    1) జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి
    2) జస్టిస్ జె. చలమేశ్వర్
    3) జస్టిస్. ఎల్. నర్సింహారెడ్డి
    4) జస్టిస్ బి. చంద్రకుమార్
16. పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబా జాతరను ఏ వంశీయులు పూజలు చేసి ప్రారంభిస్తారు?
    1) లంబాడీ వంశీయులు
    2) గొత్తికోయ వంశీయులు
    3) మెస్రం వంశీయులు
    4) గోండు వంశీయులు
17. బోనాల పండగ సందర్భంగా వీధుల్లో చేసే నృత్యం ఏది?
    1) రేల 2) గరగ
    3) థింసా 4) గుస్సాడి
18. కింది వారిలో తెలంగాణ ప్రగతి వేదికతో సంబంధం ఉన్నవారు?
    1) రాపోలు ఆనంద భాస్కర్
    2) రాపోలు అంజయ్య
    3) ప్రణయ భాస్కర్
    4) విజయ భాస్కర్
19. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను ఏ మాసంలో జరుపుకుంటారు?
    1) మాఘం 2) ఆశ్వయుజం
    3) ఆషాఢం 4) భాద్రపదం
20. అంపశయ్య నవీన్ రచించిన ప్రసిద్ధ నవల ఏది?
    1) కాల రేఖలు
    2) భూమి పుత్రుడు
    3) సలాం హైదరాబాద్
    4) జీవన సమరం
21. ముంగిలి తెలంగాణలోని ప్రాచీన సాహిత్యం అనే పుస్తకాన్ని సమకూర్చి సంపాదకత్వం వహించిన వారు ఎవరు?
    1) బోయ జంగయ్య
    2) సుంకిరెడ్డి నారాయణ రెడ్డి
    3) జూలూరి గౌరీ శంకర్
    4) సి. నారాయణరెడ్డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2 | 2-1 | 3-4 | 4-1 |
| 5-2 | 6-3 | 7-3 | 8-3 |
| 9-2 | 10-4 | 11-1 | 12-4 |
| 13-4 | 14-3 | 15-3 | 16-3 |
| 17-2 | 18-1 | 19-2 | 20-1 |
| 21-2 | | | |

### గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. తెలంగాణ చరిత్రలో ప్రస్తావించిన బిక్కవోలు అనే ప్రాంతాన్ని నేడు ఏమని పిలుస్తారు?
   1) బిక్నూర్ 2) బిచ్కుంద
   3) భువనగిరి 4) బాన్సువాడ
2. నిర్మల్ బొమ్మల కోసం ఉపయోగించే కర్ర ఏది?
   1) సాల్ కర్ర 2) టేకు కర్ర
   3) పునికి కర్ర 4) గంధపు కర్ర
3. జై బోలో తెలంగాణ చిత్ర సంగీత దర్శకుడెవరు?
   1) దేవీశ్రీప్రసాద్ 2) కీరవాణి
   3) వందేమాతరం శ్రీనివాస్
   4) చక్రి
4. కాళేశ్వరం దేవాలయంలో ప్రధాన దైవ స్వరూపం ఏది?
   1) ఆంజనేయస్వామి
   2) వేంకటేశ్వర స్వామి
   3) పరమశివుడు 4) శ్రీరాముడు
5. తెలంగాణలో దసరాపండుగ సందర్భంగా కింది ఆచారాలు పాటిస్తారు. వీటిలో భిన్నమైనవి?
   1) బంగారం ఇచ్చిపుచ్చుకోవడం
   2) ఆరోజు ఉపవాసం పాటించడం
   3) జమ్మికొట్టడం
   4) పాలపిట్టను చూడటం
6. కిందివాటిలో సరిగా లేని జతను గుర్తించండి?
   1) ఐతారం- ఆదివారం
   2) సోపతి -స్నేహం
   3) తాతీల్లు - సెలవులు
   4) తబాదల -పోస్టాఫీసు
7. తెలంగాణ వ్యాప్తంగా అనేక ఇళ్లల్లో 'పాన్‌దాన్' పేరుతో కనిపించే ఒక వస్తువు?
   1) ప్రథమ చికిత్స సామగ్రి పెట్టే
   2) నమలడానికి ఉపయోగించే తమలపాకులు, ఇతర సామగ్రి ఉండే పెట్టే
   3) వ్యవసాయ పనిముట్లను భద్రపరిచే పెట్టె
   4) కళ్ళద్దాలు భద్రపరిచే పెట్టే
8. నాగేటి సాలల్ల నా తెలంగాణ నా తెలంగాణ పాటను రాసిందెవరు?
   1) నందిని సిధారెడ్డి
   2) దేశపతి శ్రీనివాస్
   3) గోరెటి వెంకన్న 4) అందెశ్రీ
9. కింది వాటిని వ్యవస్థాపక సంవత్సరం ఆధారంగా క్రమపద్ధతిలో తెలపండి?
   ఎ) ఉస్మానియా జనరల్ హాస్పిటల్
   బి) సిటీకాలేజ్
   సి) ఉస్మానియా యూనివర్సిటీ
   డి) నిజాం కాలేజీ
   1) బి, డి, సి, ఎ 2) డి, సి, బి, ఎ
   3) బి, సి, డి, ఎ 4) డి, బి, సి, ఎ
10. కుతుబ్ షాహీ రాజ్య చివరి పాలకుడు ఎవరు?
    1) అబ్దుల్లా కుతుబ్‌షా
    2) అబుల్ హసన్ తానీషా
    3) మహమ్మద్ కులీ కుతుబ్‌షా
    4) ఇబ్రహీం కులీ కుతుబ్‌షా
11. శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం ఎక్కడ ఉంది?
    1) హైదరాబాద్ 2) వరంగల్
    3) విజయవాడ 4) అనంతపురం
12. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవిని గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన విశ్వవిద్యాలయం ఏది?
    1) ఉస్మానియా విశ్వవిద్యాలయం
    2) ఆంధ్ర విశ్వవిద్యాలయం
    3) కాకతీయ విశ్వవిద్యాలయం
    4) తెలంగాణ విశ్వవిద్యాయలం
13. హైదరాబాద్‌లో నిజాం పాలనలో ఏర్పాటు చేసిన అంతరిక్ష ఖగోళ పరిశోధన కేంద్రం పేరు?
    1) లుంబినీ ఖగోళ పరిశోధన కేంద్రం
    2) బిర్లా ఖగోళ పరిశోధన కేంద్రం
    3) నిజామియా ఖగోళ పరిశోధనా కేంద్రం
    4) సికింద్రాబాద్ ఖగోళ పరిశోధనా కేంద్రం
14. భువనగిరి సభ ఎప్పుడు జరిగింది?
    1) 1995 2) 1996
    3) 1997 4) 1998
15. మిలియన్ మార్చ్‌ను ఎప్పుడు నిర్వహించారు?
    1) 10 ఏప్రిల్ 2011
    2) 10 మార్చి 2011
    3) 11 ఏప్రిల్ 2011
    4) 11 మార్చి 2011
16. గన్‌పార్కులో తెలంగాణ అమరవీరుల స్థూపానికి శంకుస్థాపన చేసిన వ్యక్తి ఎవరు?
    1) మర్రి చెన్నారెడ్డి
    2) సదా లక్ష్మి
    3) లక్ష్మీ నారాయణ
    4) జి. వెంకటస్వామి
17. టీఆర్ఎస్ రెండో వార్షికోత్సవాన్ని ఏ పేరుతో జరిపారు?
    1) సింహగర్జన 2) జైత్రయాత్ర
    3) పొలికేక 4) శంఖారావం
18. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఢిల్లీలో దీక్ష నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధులు ఎవరు?
    1) బూర్గుల నర్సింగరావు
    2) కొండా లక్ష్మణ్ బాపూజీ
    3) సదాలక్ష్మి
    4) జి. వెంకటస్వామి
19. తెలంగాణ ఉద్యమ కాలంలో సాగిన వినూత్న నిరసన రూపం ఏది?
    1) బహిరంగ సభ 2) ర్యాలీ
    3) వంటావార్పు 4) ధర్నా
20. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఢిల్లీలో ఆత్మహత్య చేసుకున్న ఉద్యమకారుడు ఎవరు?
    1) గిరియాదవ్ 2) నాగరాజు
    3) ఇషాంత్‌రెడ్డి 4) యాది రెడ్డి
21. సిద్దిపేటలో దీక్ష కోసం బయలుదేరిన కేసీఆర్ ను ఆరెస్ట్ చేసి ఏ జైలులో బంధించారు?
    1) వరంగల్ 2) కరీంనగర్
    3) ఖమ్మం 4) నిజామాబాద్
22. కింది వారిలో జల్ జంగిల్, జమీన్ అనే నినాదాన్ని ఇచ్చింది ఎవరు?
    1) భాగ్యరెడ్డి వర్మ 2) కుమ్రం భీం
    3) రామానంద తీర్థ 4) వినోబాబావే
23. తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ ఎవరు?
    1) స్వామిగౌడ్
    2) పద్మాదేవేందర్ రెడ్డి
    3) మధుసూదనాచారి
    4) ఈటెల రాజేందర్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1 | 2-3 | 3-4 | 4-3 |
| 5-4 | 6-3 | 7-2 | 8-1 |
| 9-2 | 10-1 | 11-1 | 12-1 |
| 13-3 | 14-3 | 15-2 | 16-3 |
| 17-2 | 18-2 | 19-3 | 20-4 |
| 21-3 | 22-2 | 23-3 | |